జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :212 పేజీలు 8 వెల : 5 మంగళవారం 12 మే 2026



పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

న్యూఢిల్లీ: పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళు ్తన్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని



పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు
ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం
అందరం కూడా దానిని అసనుసరిస్తే మంచిది
సవాళ్లను అధిగమించే సమయం ఇదే
సిఐఐ సదస్సులో ఎపి సిఎం చంద్రబాబు

అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది.

ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను

ప్రధాని మా ఇంటికి రావడం గొప్ప విశేషం

మరచిపోలేని అనుభూతిని పొందాం

ఎక్స్ వేదికగా చంద్రబాబు, లోకేశ్ భావోద్వేగం

అమరావతి: హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తమ నివాసానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ రావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ భావోద్వేగంగా స్పందించారు. సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు చేస్తూ ప్రధాని పర్యటనను ప్రత్యేకమైన సందర్భంగా వారు అభివర్ణించారు. ప్రధాని మోదీకి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ స్వాగతం పలకడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ మేరకు సీఎం సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తమ కుటుంబం ఎప్పటికీ మర్చిపోలేని, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచిపోయే సాయంత్రం ఇదని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ రోజు తమ నివాసంలో ప్రధాని మోదీకి ఆతిథ్యం ఇవ్వడం తమకు లభించిన గొప్ప గౌరవం, సంతోషమని చెప్పుకొచ్చారు. ఆప్యాయత, అనురాగంతో ప్రధాని తమతో గడిపిన ఈ సందర్భం తమ అందరికీ ఎంతో ప్రత్యేకమని వ్యాఖ్యానించారు. తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

సభ్యులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

మరో సహభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు

హైదరాబాద్, మే 11 : తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు

-మిగతా 2 లో..

రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు

గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు

వరంగల్, మే 11 : లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి

-మిగతా 2 లో..

రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా మాటలెందుకు

ప్రధాని పర్యటనపై మంత్రి పొన్నం వ్యాఖ్యలు

హైదరాబాద్, మే 11 :ప్రధానమంత్రి మోదీ తెలంగాణకు వచ్చి అభివృద్ధికి నిధులేమీ ఇవ్వకుండా పెట్రోల్, బంగారం, వంట నూనె వాడవద్దని చెప్పి వెళ్లారని

-మిగతా 2 లో..

హ్యామ్ రోడ్లపై సీఎంతో చర్చలు

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

నాణ్యమైన మౌలిక వసతుల అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. మొత్తం 6,092 కిలోమీటర్ల పొడవుతో 34 ప్యాకేజీలుగా హ్యామ్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు.

హైదరాబాద్,మే 11 :హ్యామ్ తుది అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డితో మంగళవారం లేదా బుధవారం కలిసి చర్చిస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హ్యామ్ ప్రాజెక్ట్ పురోగతిపై సోమవారం సచివాలయంలో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ

-మిగతా 2 లో..

రాష్ట్రానికి వచ్చి సుద్దులు చెప్పిన ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎద్దేవా చేశారు. తెలంగాణకు ప్రధాని వస్తే రాష్ట్రానికి మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ అభివృద్ధికి నిధులేమీ ప్రకటించకుండా పెట్రోల్, డీజిల్ వాడవద్దు.. బంగారం కొనవద్దు.. వంట నూనె వాడవద్దు అని చెప్పడం ప్రధాని హోదాకు తగదని అన్నారు. సోమవారం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. వేలాది కార్లతో రోడ్ షో చేసిన మోదీ ప్రజలకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయాందోళనలు కలిగించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై సీబీఐ దర్యాప్తు చేయాలని భాజపా నేతలు గతంలో డిమాండ్ చేశారని, ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించినా కేంద్రం ఎందుకు చేయడం లేదని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన 12 ఏళ్లలో కేంద్రం ఏం చేసిందో చెప్పాలని సవాల్ విసిరారు. ఆర్ఆర్ఆర్ నిధులు, మెట్రో నిధులు, రేడియల్ రోడ్లు, గోదావరి పుష్కరాలకు ప్రత్యేక నిధులు సహా రాష్ట్రానికి కావాల్సిన అభివృద్ధి అంశాలపై తెలంగాణలోని 8 మంది భాజపా ఎంపీలు.. ఒక్క వినతిపత్రమైనా ఇచ్చారా? అని మంత్రి నిలదీశారు. బీసీ హక్కులు, దేవాలయాల అభివృద్ధి, క్యూర్ ఏరియా అభివృద్ధి వంటి కీలక అంశాలపై తెలంగాణ భాజపా నేతలు మాట్లాడటం లేదని మంత్రి విమర్శించారు. రాహుల్ గాంధీ సూచనలతో తెలంగాణలో కులగణన నిర్వహించామని, జనగణనలో బీసీ కులాల వివరాలు చేర్చాలని కేంద్రాన్ని కోరినా మోదీ సర్కార్ స్పందించడం లేదని మంత్రి పొన్నం ఆరోపించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదని విమర్శించారు. బండి సంజయ్ కుమారుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో కేంద్ర మంత్రి హోదా ఉపయోగించి విచారణ అడ్డుకోవద్దన్నారు. విచారణ నిష్పక్షపాతంగా జరగాలని, దోషులకు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో పలు కీలక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. హ్యామ్ ప్రాజెక్ట్ టెండర్ ప్రక్రియపై అధికారులను ఆరా తీశారు. దేశవ్యాప్తంగా ఎన్‌హెచ్ఏఐ, ఇతర రాష్ట్రాలు అమలు చేస్తున్న హ్యామ్ మోడల్ వివరాలు మంత్రికి వివరించారు అధికారులు. బిటుమెన్ ధర మెట్రిక్ టన్నుకు రూ.44 వేల నుంచి రూ.89 వేలకు పెరిగిందని తెలిపారు. బిటుమెన్ ధరల్లో దాదాపు వందశాతం పెరుగుదల నమోదైందని అధికారులు వివరించారు. జీఎస్టీ అదనపు భారం, ఇతర మెయింటెనెన్స్, పశ్చిమాసియ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ధరలు పెరగడానికి కూడా ఓ కారణమని అధికారులు పేర్కొన్నారు. గుజరాత్‌లో 66శాతం, మహారాష్ట్రలో 47శాతం ధరలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో ధరలు తక్కువగా ఉన్నాయని వెల్లడించారు. రూ.5 లక్షల కోట్లతో దేశంలో 374కు పైగా హ్యామ్ ప్రాజెక్టులు కొనసాగు తున్నాయని మంత్రి తెలిపారు.

ఆరోగ్యశాఖలో 1919 నర్సింగ్ ఆఫీసర్ల నియామకం

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ కార్యక్రమం ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో మంగలశారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీసంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. వీరితో పాటు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామక పక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నర్సింగ్ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయి. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు. ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్యసేవలు మరింత బలోపేతం అవుతాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలను విస్తరించేందుకు కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు ఉపయోగపడనున్నారని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా మారింది. కరోనా కాలంలో నర్సులు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ, ఆరోగ్యరంగంలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంది. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సులు ముందుండి సేవలందిస్తున్నారని, వారి సేవలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

సికింద్రాబాద్ యువకుడి హత్యకేసు

హైదరాబాద్, మే11 : సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యావన్ అనే యువకుడు హత్యకు సంబంధించిన కేసులో పురోగతి సాధించారు. యావన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యావన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా యావన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి వెల్లడించారు. ఈనెల 7వ తేదీన చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యావన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశామని అన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యావన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయ్‌లు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు. పక్కా ప్లాన్ చేసి.. యావన్‌ను హత్య చేశారు. హత్యకు నాలుగు రోజుల ముందు నుంచే యావన్‌ను చంపేందుకుప్లాన్ చేశారు. మేడిబావి ప్రాంతానికి వస్తే యావన్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. 7వ తేదీన యావన్ తన స్నేహితుడైన సుబ్బు ఇంటికి వచ్చాడు. అదే సమయంలో గ్యాంగ్ వచ్చి యావన్‌తో గొడవ పడ్డారు. ఆ సమయంలో ఒకరు కత్తితో యావన్‌ను పొడిచారు. అనంతరం మిగిలిన నిందితులు కూడా యావన్‌ను కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడి యావన్‌ను స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పారు' అని డీసీపీ వెల్లడించారు. యావన్‌కు ఒక యువతితో స్కూల్ డేస్ నుంచి పరిచయం ఉంది. గత రెండేళ్లుగా ఇద్దరు ప్రేమలో ఉన్నారు. వారి ప్రేమ విషయం యువతి తల్లిదండ్రులకు నచ్చలేదు. దీంతో అతన్ని హెచ్చరించారు. అయినా యావన్ అలానే అమ్మాయితో ప్రేమ కొనసాగించాడు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసమే నా పోరాటం

(మొదటిపేజీ తరువాయి)

సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటీష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్ఐఆర్‌ను ప్రయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఆశించిన మేరకు సహకారం లేదని చెప్పారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని మండిపడ్డారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించకుండా నిర్లక్ష్యం ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ జపం చేయకుండా బీజేపీ బతకదని విమర్శించారు. తెలంగాణలో 818 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని అన్నారు. మావోయిస్టుల లొంగుబాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చెప్పారు. గణపతి వంటి నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే వైద్య సహాయం, ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రాణాలు ఇచ్చిందని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీని చంపిన వాళ్లకు కూడా సోనియా గాంధీ క్షమాభిక్ష పెట్టారని ప్రస్తావించారు. ప్రధాని మోదీ మాట్లాడిన కొన్ని మాటలు దురదృష్టకరమని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. బంగారం కొనొద్దు, విమానాల్లో ప్రయాణం చేయొద్దని ప్రజలకు చెప్పడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యమని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. విదేశాంగ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రతిపక్షాల సూచనలు తీసుకోవాలని, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి చర్చించాలని కేంద్రానికి సూచించారు. మోదీ అనుభవరాహిత్యం, అహంకారం వల్ల దేశాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్‌ను దేనికి సంబంధం లేకుండా అమలు చేయడానికి అవకాశం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మహిళా రిజర్వేషన్లు అమలు చేయొచ్చని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన 543 లోక్‌సభ సీట్లను దామాషా ప్రకారం చేసేందుకు అవకాశం ఉందని తెలిపారు. 50 శాతం పెంపు అనే దానికి కూడా ఎలాంటి ఫార్ములా లేదని చెప్పుకొచ్చారు. సీట్ల పెంపకంపైనే అందరికీ అభ్యంతరాలు ఉన్నాయని అన్నారు. జమిలి ఎన్నికలు 2029లో జరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన కేసు విషయంపై కూడా సీఎం స్పందించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మే 8వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదైందని, ప్రధాని మోదీ పర్యటన భద్రతా ఏర్పాట్ల కారణంగా విచారణ ఆలస్యమైందని వివరించారు. ఇప్పుడు దర్యాప్తు వేగవంతం చేశామని, సిట్ ఏర్పాటు చేశామని.. సీనియర్ మహిళా అధికారిని విచారణాధికారిగా నియమించినట్లు చెప్పారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని.. ఎవరినీ ఇప్పటివరకు వదలిపెట్టలేదని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కూడా సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. గతంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఫిర్యాదు చేసిన ఆయనే తర్వాత ప్రభాకర్ రావును నీతిమంతుడని చెప్పారని గుర్తుచేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ దగ్గర ఆధారాలు ఉంటే పోలీస్ కమిషనర్‌కు ఇవ్వొచ్చని.. మైక్‌ల ముందు స్టేట్‌మెంట్లు ఇవ్వడం వల్ల విచారణ జరగదన్నారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్ తీసుకుని దొరికినా తాము వదల్లేదని తెలిపారు. ఖాళీగా ఉన్నామని కేటీఆర్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోలీసుల డ్యూటీ చేస్తామంటే ఎలా అని ప్రశ్నించారు. గడీలు బద్దలు కొడతానని గతంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చెప్పారని ప్రస్తావించారు. అకాల వర్షాల వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అయినప్పటికీ తడిసిన ధాన్యాన్ని కూడా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని చెప్పారు. పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత చర్చలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు వివరణ ఇచ్చే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. యూరియా కేంద్రం ఇవ్వాలని.. రాష్ట్ర ప్రభుత్వం పంచాలని తెలిపారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశంపై ఇప్పటికే మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసినట్లు సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. మహారాష్ట్ర సీఎం స్పందించేలా చూడాలని ప్రధాని మోదీకి కూడా లేఖ పంపినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాల మధ్య సమస్యలు వచ్చినప్పుడు ప్రధాని పెద్దరికం వహిస్తే మంచిదని వ్యాఖ్యానించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ద్వారా కూడా చర్చలు జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

(మొదటిపేజీ తరువాయి)

చైర్ పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది.

చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించు కుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాల కు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.

రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు కృషి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారులతో, ప్రాజెక్ట్ కన్‌స్టలెంట్లతో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమలశాఖపై ఆయన సమీక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టడానికి వివిధ రాష్ట్రాల పారిశ్రామికవేత్తలు ఆస్తకి చూపుతున్నారని, ఆ దిశలో పరిశ్రమలశాఖ అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందని, తగు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎం.ఒ.యు.లతోపాటు పెట్టుబడి దారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సిఎస్ తెలిపారు. భారీ పెట్టుబడులతో పాటు స్థానిక యువతకు అధిక స్థాయిలో ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ఫార్మా రంగం, చేనేత ఉత్పత్తులు, టెక్స్ టైల్ పార్కులు, ఐటి పరిశ్రమలు, డేటా సెంటర్లు, డ్రైపోర్టులు సంబంధిత రంగాల్లో పారిశ్రామికవేత్తలు భారీగా పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి కనబరుస్తున్నారని, తెలంగాణ రైజింగ్ -2047 విజన్ కు వారు ఆకర్షితులవుతున్నందున అధికార యంత్రాంగం కూడా తగు కార్యాచరణ ప్రణాళికతో వారిని ప్రోత్సహించాలన్నారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ తదితర ఐటి సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నారని అధికారులు తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగం, డెయిరీ ఉత్పత్తుల రంగంలో కూడా పెట్టు బడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పెట్టుబడులతో పాటు యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు లభించే అవకాశాలు ఉన్నాయని అధికారులు అన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

17 రాష్ట్రాలు, 5 యూటీల్లో త్వరలో మూడో దశ 'సర్' : ఈసీ

(మొదటిపేజీ తరువాయి)

అధికారులు తెలిపారు. మిగిలిన 40 కోట్ల ఓటర్లకు సంబంధించి 17 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల్లో మూడోదశ సవరణ ప్రక్రియ చేపట్టనున్నారు. వాస్తవానికి ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులకు కేంద్ర ఎన్నికల సంఘం ఫిబ్రవరి 19నే లేఖ రాసింది. ఏప్రిల్‌లో ఈ ప్రక్రియ ఉంటుందని, అందుకు సన్నద్ధంగా ఉండాలని సూచించింది. అయితే, వివిధ కారణాల రీత్యా షెడ్యూల్‌లో ఆటంకం ఏర్పడింది. బిహార్‌లో ఓటర్ల సమగ్ర సవరణ చేపట్టడంపై ఆయా పార్టీలు సుప్రీంకోర్టు తలుపుతట్టడం, పశ్చిమ బెంగాల్‌కు సంబంధించి తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం వంటి కారణాలతో ఈ ప్రక్రియ ఆలస్యం అయ్యింది.

13న పాలిటెక్నిక్ ప్రవేశ రీక్ష

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో మూడు సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ, ఉద్యానవన , వెటర్నరీ డిప్లొమా కోర్సుల ప్రవేశానికి ఉదయం 11 గంటల నుంఇ మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 56,494 మంది విద్యార్థులు, 49,945 మంది విద్యార్థినులు పరీక్షలకు దరఖాస్తులు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 293 పరీక్ష కేంద్రాను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి సెల్‌ఫోన్ కానీ, ఏ ఇతర ఎలక్ట్రానిక్స్ వస్తువులను అనుమతించబోమని వివరించారు.

గుప్తనిధుల కోసమే ఆలయం కూల్చివేత

(మొదటిపేజీ తరువాయి)

వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్మిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎమ్మిగనూరు డంప్ యార్డ్ తరలింపు ప్రయత్నాలు మానుకోవాలి.

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు మండలం సొగనూరు రోడ్డు లో ఉన్న మున్సిపల్ డంప్ యార్డ్ ను ఎమ్మిగనూరు మండలం పరమాన్ దొడ్డి, పెద్దకడుబూరు మండలం రాగిమాన్ దొడ్డి గ్రామాలు మధ్య ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ను ఉపసంహరించుకోవాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పరమాన్ దొడ్డి జీ నల్లారెడ్డి సూచించారు. సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటన నల్లా రెడ్డి మాట్లాడుతూ శివన్న నగర్, టిడ్కో ఇళ్ల కాలని ప్రజల కు ఇబ్బంది అవుతుందనే ఉద్దేశంతో అక్కడ ఉన్న డంప్ యార్డ్ ను పరమాన్ దొడ్డి రాగిమాన్ దొడ్డి, బనవాసి ఫారం, నవోదయ స్కూల్, పవర్ గ్రిడ్ , ఎల్ఎల్సి కాలువ సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంత ప్రజల అనారోగ్యాలకు ముప్పు వాటిల్లుతుంది. ఈ ప్రాంతంలోని రోడ్డు మార్గాన నిత్యం వందలాది మంది విద్యార్థులు ,ప్రజలు తో పెద్ద కడబుర్ కు వెళ్లే ప్రయాణికులు ప్రయాణిస్తుంటారు. ఇక్కడ డంప్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ను మానుకోవాలి.లేకపోతే న్యాయ పోరాటం చేస్తాం. డంప్ యార్డ్ ఏర్పాటు చేసే ప్రాంతానికి నవోదయ విద్యాలయ,పరమాన్ దొడ్డి, రాగిమాన్ దొడ్డి, బనవాసి ఫారం,పవర్ గ్రిడ్ కు కేవలం అర కిలోమీటర్ మాత్రమే దూరం ఉంది.డంప్ యార్డ్ ను వెదజల్లే దుర్వాసన చెత్త చెదారం, ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థ పదార్థాలు, జంతు కలేబరాలు ఎల్ఎల్సి కాలువ లో కలిసి ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు వెళుతున్న త్రాగు నీరు విషపూరితం అయ్యే ప్రమాదం ఉంది. చెత్త ను ఎరువు గా మార్చి వాతావరణ కాలుష్యం ను నివారిస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుంది. ఎమ్మిగనూరు లో ఈ ప్రక్రియను అమలు చేస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు .అక్కడ చేయలేని పనిని ఇక్కడ ఎలా చేస్తారని ప్రశ్నించారు.కేవలం గ్రామాల ప్రజలు అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అధికారులు పాలకులు డంప్ యార్డ్ ను ఇక్కడ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు సాగిస్తున్నారు.దీనిని అడ్డుకోవడానికి స్థానిక ప్రజలు రాజకీయాలకు అతీతంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.లేకపోతే భవిష్యత్తు లో మన ఆరోగ్యాలకు,ప్రాణాలకు రక్షణ ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు గొల్ల రంగన్న గ్రామ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి చాకలి మల్లన్న బోయ హనుమప్ప బోయ ఉరుకుందు బోయ వెంకటేశ్వర్లు నవోదయ కుమార్ గొల్ల లక్ష్మన్న గొల్ల నవనేపాటి గొల్ల రాఘవేంద్ర ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు.

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలపై వినతులను జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.
ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి విచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 94 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి.

ఉదయం న్యూస్ వనపర్తి.

.పెబ్బేరు మండలం జనుంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సేవా సమితి భవన నిర్మాణానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కమ్యూనిటీ పరమైన అభివృద్ధి జరగడం శుభసూచకమని గ్రామాలోని అన్ని సంఘాలు బలోపేతం అయిన రోజున గ్రామం బలపడుతుందని ప్రతి ఒక్క సంఘం బలపడాలని ఎమ్మెల్యే అభిప్రాయం వ్యక్తం చేశారు.గ్రామాలలోని ప్రతి సంఘం అభివృద్ధి చెందాలని అందుకు; తాను ఎల్లవేళలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రెడ్డి సేవా సమితి సభ్యులు నా మనసును తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్: వనపర్తిలో NSUI గర్జన!

ఉదయం న్యూస్ వనపర్తి.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో (గ్రూజూరా) కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రాజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ NSUI రాష్ట్ర అధ్యక్షుడు యదవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో NSUI జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని NSUI హెచ్చరించింది. బేటీ బచావో -- బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో NSUI జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో ఘనంగా ప్రారంభమైన 'పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్' క్రికెట్ టోర్నమెంట్

నంద్యాల, మే 11:- ఉదయం న్యూస్ ప్రతినిధి

నంద్యాల జిల్లా యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన "పిడతల సుధాకర్ సమ్మర్ ప్రీమియర్ లీగ్" క్రికెట్ టోర్నమెంట్‌ను టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ సోమవారం ఘనంగా ఎస్.పి.జి గ్రౌండ్ నందు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. ఇంతటి భారీ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసిన పిడతల సుధాకర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ టోర్నమెంట్‌లో జిల్లా నలుమూలల నుండి సుమారు 50 జట్లు పాల్గొంటున్నాయి. నేటి నుంచి ప్రారంభమైన ఈ పోటీలు మే 20వ తేదీ వరకు ఉత్సాహంగా సాగుతాయని తెలిపారు. విజేతలకు ప్రోత్సాహకంగా భారీ నగదు బహుమతులను ప్రకటించారు ప్రథమ బహుమతి: రూ. 50,000/- (దాత: పిడతల సుధాకర్), ద్వితీయ బహుమతి: రూ. 30,000/- (దాతలు: ఏరుకలా నాగేంద్ర, ఔక్ సంపత్, గుండి ప్రేమ్), తృతీయ బహుమతి: రూ. 20,000/- (దాతలు: సింహాసనం నాగేష్, స్కైనెట్ సాయి జయంత్) ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, మాజీ కౌన్సిలర్ కృపాకర్ , శరత్, జార్జ్, నాగేష్, సాయి జయంత్, అరుణ్ బేగ్ నిర్వాహకులు, క్రీడాకారులు మరియు క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్: వనపర్తిలో ఎన్ ఎస్ యు ఐ గర్జన!

ఉదయం న్యూస్ వనపర్తి.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు యదవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ యు ఎస్ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.
ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యు ఐ. హెచ్చరించింది. బేటీ బచావో -- బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామాకు డిమాండ్: వనపర్తిలో ఎన్ ఎస్ యు ఐ గర్జన!

ఉదయం న్యూస్ వనపర్తి.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేస్ రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. ఈ నేపథ్యంలో టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు యదవల్లి వెంకటస్వామి పిలుపు మేరకు, వనపర్తి జిల్లా కేంద్రంలో ఎన్ యు ఎస్ ఐ జిల్లా నాయకులు బి.శ్రీకాంత్ ఆధ్వర్యం లో ఉవ్వెత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఒక మైనర్ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు ఎంతటి వారైనా సరే, చట్టం ముందు మోకరిల్లాల్సిందే. రాజకీయ పలుకుబడితో కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఎన్ ఎస్ యు ఐ. హెచ్చరించింది. బేటీ బచావో -- బేటీ పడావో" అని ప్రగల్భాలు పలికే బీజేపీ నాయకులు, తమ స్వంత ఇంట్లోనే మహిళల భద్రత గాలికి వదిలేశారని నాయకులు మండిపడ్డారు. బాధితురాలికి న్యాయం జరగాలంటే బండి సంజయ్ తక్షణమే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడికి అత్యంత కఠినమైన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేస్తూ వనపర్తి వీధుల్లో నిరసన హోరు వినిపించారు.అధికార గర్వంతో ఆడబిడ్డల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోం. చట్టం తన పని తాను చేయాలి, బాధితురాలికి సంపూర్ణ న్యాయం కలగాలి.ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు బి. శ్రీకాంత్ , అనిల్ , శివ , అబ్రార్ , రఫీక్ , నరేష్ , కార్తీక్ , రాజు , భాను , శివాజీ , పవన్ , తదితరులు పాల్గొన్నారు.

పట్ట పగలే చోరీ.

హోళగుంద,ఉదయం న్యూస్:

మండల కేంద్రంలో సోమవారం స్థానిక బస్టాండ్ నందు పట్ట పగలే శాంతమ్మ ఆదోనికి బస్సు ఎక్కుతుండగా చేతులు పెట్టుకున్న సంచిలి కోసి సంచిలో ఉన్న పర్స్ ప్యాకెట్ లో వివరాలు బంగారం డబ్బులు తీసుకెళ్లారని చోరికి గురైంది.వివరాలోకెళ్తే క్యాంపు నందు నివాసం ఉంటున్న శాంతమ్మ భర్త ప్రభాకర్ మహిళ ఆదోని వెళ్లేందుకు 10000 వేలు నగదు,కొంత మొత్తంలో నగదును సంచిలో పెట్టుకుని బస్టాండ్ కు వచ్చింది. అయితే సదరు మహిళ బస్సు ఎక్కుతుండగా గుర్తు తెలియని దుండగులు సంచిలో ఉన్న పర్స్ ప్యాకెట్ లో ఆధార్ కార్డ్ ఇంటి తాళం రెండు తులాల బంగారం చైన్ ఆభరణాలు,నగదును అపహరించినట్లు సమాచారం.అనంతరం బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్ఐ దిలీప్ కుమార్ కు సంఘటన పై పిర్యాదు చేశారు.

పిడుగురాళ్ల ఉర్దూ అకాడమీలో పుస్తకాలు పంపిణీ

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 11:

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో చైర్మన్ మహమ్మద్ ఫరూక్ సుబ్లి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంలో గల ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ కంప్యూటర్ మరియు లైబ్రరీ సెంటర్ ఆధ్వర్యంలో "ఆవో ఉర్దూ సిఖే" కార్యక్రమం స్థానిక మదరస అసరా ఫుల్ ఉలూమ్ ట్రస్ట్ లో సోమవారం పుస్తక పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ ఉర్దూ అకాడమీ ఉద్యోగులు మరియు మదరసా ముఫ్తీ షేక్ అబ్దుల్ సలాం, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మరియు పట్టణ మైనార్టీ సీనియర్ నాయకులు షేక్ బాబావలి, టౌన్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ముజీబ్, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, 20వ వార్డు అధ్యక్షులు షేక్ సైదా, టిడిపి సీనియర్ నాయకులు షేక్ వాచర్ బుడే, సీనియర్ నాయకులు షేక్ ఫరీద్ మేస్త్రి, యూత్ నాయకులు షేక్ ఫయాజ్ రెహమాన్, పట్టణ కార్పెంటర్ వర్కర్స్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజావాణి కి 185 దరఖాస్తులు అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.
సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 129 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజన్లో పరిధిలో ఆర్డీవోల ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది.కరీంనగర్ రెవెన్యూ డివిజన్ కు 40 దరఖాస్తులు, హుజురాబాద్ రెవిన్యూ డివిజన్ కు 16 దరఖాస్తులు వచ్చాయి.కలెక్టర్, రెవిన్యూ డివిజన్లలో వచ్చిన మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీఓ మహేశ్వర్, జెడ్పి సీఈవో శ్రీనివాస్, డి ఆర్ డి ఓ శ్రీధర్, ఏవో సుధాకర్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వెండి నాగాభరణం సమర్పణ

ఉదయం ప్రతినిధి శ్రీశైలం.శ్రీశైల దేవస్థానం,

ఈ రోజు (11.05.2026) శ్రీ యం. దినేష్, మదనపల్లి, అన్నమయ్య జిల్లా వారు అయిదు శిరస్సులతో కూడిన వెండి నాగాభరణాన్ని దేవస్థానమునకు సమర్పించారు. ఈ వెండి నాగాభరణం బరువు 2 కేజీల 610 గ్రాములు.
ఆలయ ప్రాంగణములోని ఆశీర్వచన మండపములో దాతలు వీటిని అమ్మవారి ప్రధానార్చకులు విజయస్వామి, వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, అమ్మవారి ఆలయ పర్యవేక్షకులు గంజి రవి, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా శ్రీమతి సావిత్రిలకు అందజేశారు.
అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసానికి చేరుకున్న ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మీయ స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

హామీల అమలులో విఫలం: ఎమ్మెల్యే అఖిల ప్రియపై భూమా కిషోర్ రెడ్డి విమర్శలు

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియపై వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ఆమె పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. సోమవారం మీడియాతో మాట్లాడిన ఆయన, కొత్త పింఛన్లు, మహిళలకు ఆర్థిక సహాయం, యువతకు ఉద్యోగాల కల్పన వంటి హామీలు కేవలం మాటలకే పరిమిత మయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతను మోసం చేశారని మండిపడ్డారు. రైతుల సమస్యలపైనా ఎమ్మెల్యే నిర్లక్ష్యంగా వ్యవహరి స్తున్నారని ఆయన విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నప్పటికీ స్పందన లేకపోవడంబాధాకరమన్నారు. వెంటనే చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ప్రజల సమస్యలను పట్టించుకోకుండాకాలయాపన చేయడం తప్ప అఖిల ప్రియ నుంచి ఉపయోగకర చర్యలు కనిపించడం లేదని భూమా కిషోర్ రెడ్డి విమర్శించారు.

కడప ఎస్పీ ని కలిసిన వైఎస్ఆర్సిపి నేతలు

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప జిల్లా పోలీస్ కార్యాలయం నందు వైఎస్ఆర్ కడప జిల్లా ఎస్పీ శ్రీ నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ గారిని కడప పార్లమెంట్ సభ్యులు శ్రీ వైయస్ అవినాష్ రెడ్డి గారు, మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా గారు జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్ రెడ్డి గారు, సిఇసి సభ్యులు కే.సురేష్ బాబు గారితో పాటు ఇతర నేతలు సోమవారం కలిశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ నెల 9న జరిగిన ఘటన దురదృష్ట కరం... అన్నారు. దశాబ్దాలుగా కడప నగరంలో మత సామరస్యం కొనసాగుతోందని, ఇకపై కూడా అదే వాతావరణం ఉండాలని కోరారు. మొన్నటి ఘటనలో కొంతమంది అమాయకులపై కేసు నమోదు చేశారు..నాలుగు రోడ్ల కూడలి కావడం వల్ల అనేకమంది అక్కడ గుమి కూడారు..అమాయకులపై కేసులు నమోదు చేశారు, వీలైనంతవరకు కేసులు లేకుండా చూడాలని ఎస్పీ గారిని కోరారు. తమ వినతిని ఎస్పీ సానుకూలంగా స్వీకరించారని తెలిపారు. తప్పు చేసిన వారిపై మాత్రమే చర్యలు ఉంటాయని, మిగతా వారిపై ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఎస్పీ హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ ఘటనలో ఇతర శక్తుల ప్రమేయంపై మాట్లాడటం సరికాదని, ఇది సున్నితమైన విషయం కావడంతో అందరూ జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మద్యం మత్తులో సొంత బైక్‌ను తగులబెట్టిన యువకుడు

ఉదయం న్యూస్ రుద్రవరం

కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ యువకుడు మద్యం మత్తులో తన ద్విచక్ర వాహనాన్ని తగులబెట్టుకున్న ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. సిఐ రాము తెలిపిన వివరాల మేరకు.. కొత్తూరు రోడ్డుకు వెళ్లే దారిలో దూదేకుల మౌలాలి (23) అనే యువకుడు మద్యం సేవించి, ఆ మత్తులో తన బైక్‌ను (ఆ్రా 39 ఐ 2927) కాల్చివేశాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ జయప్ప సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలో 273 రీడింగ్ రావడంతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు.

ఉదయం న్యూస్ వనపర్తి

తేమ పేరిట జలగలలాగ రైతులను దోచుకుంటున్న మిల్లర్లు,అధికారులు. ధాన్యం కొనుగోలు ప్రకటనలకే పరిమితం. వరి,మొక్కజొన్న వెంటనే కొనుగోలు చేయాలని మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి మెరుపు ధర్నా.
మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి వరి,మొక్కజొన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొనుగోలు కేంద్రాలు తాళ్ళ చెరువు,చినగుంటపల్లి,గోపాల్ పేట మరియు వనపర్తి మార్కెట్ యార్డును సందర్శించి రైతుల గోడు విని మార్కెట్ యార్డులో మెరుపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పంటలు పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నెలల తరబడి వేచి చూస్తున్న రైతులను ముప్పతిప్పలు పెట్టడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని దుయ్యబట్టారు. ప్రతిగింజ కొంటాం అన్న మంత్రుల,అధికారుల మాటలు ప్రకటనలకే పరిమితం అయ్యినాయని విమర్శించారు. రైతుబంధు ఇవ్వకున్న,కరెంటు కోతలు ఉన్నా, సాగునీరు ఇవ్వకున్నా అష్టకష్టాలు పడి పండించిన వరి మొక్కజొన్న ధాన్యములను కొనకుండా రైతులను హరిగోసలు పెడుతున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదని హెచ్చరించారు. ట్రాన్స్పోర్టు,హమాలీల కొరత,గన్ని బ్యాగుల కొరత తీర్చకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. యాసంగి పంటలో ఎటువంటి తరుగు ఉండదని తెలిసి కూడా క్వింటాలుకు 10కిలోల తరుగు తీస్తూ రైతులను జలగల లాగ మిల్లర్లు, అధికారులు కుమ్మకై దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ లెక్కల ప్రకారం యాసంగిలో రైతులు 65లక్షల 45వేల ఎకరాలలో వరి సాగు చేశారని 1కోటి 50లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యం ఉన్నప్పటికీ కేవలం 15,16లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.
అదేవిధంగా మొక్కజొన్న పంటను 16లక్షల 46వేల ఎకరాల లో సాగు జరిగిందని వర్షాభావం వల్ల రైతులు మొక్కజొన్న పంటకు ప్రాధాన్యత ఇచ్చారని ఎక్కడ చూసినా మొక్కజొన్న కుప్పలు కుప్పలుగా రాశులు కనిపిస్తున్నాయని నేటికి ఒక్క క్వింటాలు మొక్కజొన్న కొనుగోలు చేసిన దాఖలాలు లేవని అన్నారు కె.సి.ఆర్ హయాములో రైతులకు సకాలములో యూరియా ,కరెంట్,సాగునీరు అందించి మద్దతు ధరతో ధాన్యాన్ని కొనుగోలు చేయడంతో రైతులు వైభోగంగా గ్రామాలలో బొడ్రాయి,పెద్దమ్మ పండుగలు నిర్వహించుకుని సౌభాగ్యంగా ఉన్నారని కొనియాడారు. కనీసం యూరియా అందించలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆరోపించారు.
అన్నదాతలను అగచాట్లకు గురిచేస్తున్న ప్రభుత్వం ఆగం కాక తప్పదు అని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే వరి మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు లేని పక్షములో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిరంజన్ రెడ్డివెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్ పలుస రమేష్ గౌడ్ నందిమల్ల అశోక్,కె.మాణిక్యం,భాను ప్రకాష్,రఘువర్ధన్ రెడ్డి,రవిప్రకాష్ రెడ్డి,గంధం.పరంజ్యోతి, కౌన్సిలర్స్ మురళీ సాగర్ శ్రీకర్ గౌడ్,సర్పంచు కె. స్వప్న భాస్కర్,బి.బాలరాజు,తిరుపతయ్య, ధర్మా నాయక్, హేమంత్ ముదిరాజ్, వెంకట్ సాగర్,జోహెబ్ హుస్సేన్, మహేశ్వర్ రెడ్డి,చిట్యాల. రాము,పోతులపల్లి రాజు,నందిమల్ల. రమేష్ కవితా నాయక్,నీలస్వామి,గులాం ఖాదర్ ఖాన్,హరీఫ్,ఏ.

బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాలు ఏర్పాటు చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో బండి భగీరథ్‌పై నమోదైన కేసు విచారణను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను ఆదేశించారు. కేసు దర్యాప్తును సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.
కేసుకు సంబంధించిన వివరాలను డీజీపీ ముఖ్యమంత్రికి వివరించారు. ఈ నెల 8న ఫిర్యాదు అందినప్పటికీ ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించే విధంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో పోలీసు సిబ్బంది భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్న కారణంగా విచారణలో ఆలస్యం జరిగిందని డీజీపీ తెలిపారు.
అయితే కేసు విచారణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తక్షణమే విచారణను ముమ్మరం చేసి, అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కడపలో మతసామరస్యాన్ని ప్రభుత్వ యంత్రాంగమే కాపాడాలి.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

2026 మే నెల 11వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు, కడప స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన "వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ" సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఓబయ్య, సిపిఐ సిఎంపి జిల్లా కార్యదర్శి రమణయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏ.రామ్మోహన్, బి.మనోహర్ , జిల్లా కమిటీ సభ్యులు కే.శ్రీనివాసులు రెడ్డి, కడప నగర కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్.ఎస్.పి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రతినిధులు వామపక్ష ఐక్య కార్యచరణ కమిటీ సమావేశానికి సంఘీభావ మద్దతు తెలిపారు.
సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ వామపక్ష పార్టీల ఐక్య కార్యచరణ కమిటీ సమావేశ నిర్ణయాలు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేస్తూ... కడప నగరంలో శనివారం అల్మాస్పేట సర్కిల్ నందు జరిగిన ఉద్రిక్తతలు వెనుక ప్రేరేపించిన వారు ఎంతటి వారైనా వారిపై చర్యలు ఉండాలని డిమాండ్ చేస్తున్నట్లు వారు తెలిపారు. కేసుల్లో ఉన్న వారిని వెంటనే కోర్టులో హాజరు పరచాలని వారు డిమాండ్ చేశారు. కడపలో మతసామరస్యాన్ని ప్రభుత్వ యంత్రాంగమే కాపాడాలని కోరారు. ప్రజల్లో చీలికలు సృష్టించేందుకు చేస్తున్న రెండు మతోన్మాద పార్టీల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని వామపక్షాలు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. మతోన్మాద పార్టీలతో అధికార పార్టీ పొత్తులు తెగదింపులు చేసుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నట్లు కోరారు. సుదీర్ఘ పోరాటం, త్యాగాల స్ఫూర్తితో వచ్చిన దేశ సమైక్యత, సమగ్రతలను , భారత దేశ స్వాతంత్ర్యం ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై , ప్రభుత్వ యంత్రాంగంపై, పార్టీలపై, బాధ్యత కలిగిన పౌరులపై ఉందన్నారు. పౌరుల మధ్య సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు "శాంతి ర్యాలీ" లు నిర్వహించాలని సమావేశం కోరినట్లు తెలిపారు. పౌరులందరూ ఒకే భారత జాతిగా రాజ్యాంగం పరిగణించబడుతోందని ప్రజలందరూ అన్నదమ్ముల్లాగా , అక్క చెల్లెలు లాగా మెలగాలని సమావేశం అభిప్రాయపడిందని తెలిపారు. అందుకు అందరూ కృషి చేయాలని వామపక్షాల ఐక్య కార్చరణ కమిటీ సమావేశం కోరినట్లు తెలిపారు.

ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాల రూపుదిద్దాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి

నంద్యాల, మే 11 :- ఉదయం న్యూస్ ప్రతినిధి

ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలోనే పూర్తిస్థాయిలో పరిష్కరించి, ప్రజా ఫిర్యాదులు లేని జిల్లాగా నంద్యాలను తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 9.30 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎదురయ్యే సమస్యలపై అవగాహన పెంపొందించేందుకు ఆర్డీఓలు తప్పనిసరిగా జిల్లా కేంద్రంలో నిర్వహించే పీజీఆర్ఎస్ కార్యక్రమానికి హాజరుకావాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించే లక్ష్యంతో ప్రతి నెలలోని శు క్రవారాల్లో నియోజకవర్గాల వారీగా ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఒకే వారంలో అన్ని సమస్యలు పరిష్కరించడం సాధ్యం కాకపోవడంతో, నెలలోని అన్ని శు క్రవారాల్లో ఒకే నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా సమస్యలను సమగ్రంగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ఇందులో భాగంగా 134–ఆళ్లగడ్డ నియోజకవర్గంలో మే నుంచి జూన్ వరకు, 135–శ్రీశైలం నియోజకవర్గంలో జూన్ నుంచి జూలై వరకు, 136–నందికొట్కూరు నియోజకవర్గంలో జూలై నుంచి ఆగస్టు వరకు, 138–పాణ్యం నియోజకవర్గంలో ఆగస్టు నుంచి సెప్టెంబర్ వరకు, 139–నంద్యాల నియోజకవర్గంలో సెప్టెంబర్ నుంచి అక్టోబర్ వరకు, 140–బనగానపల్లె నియోజకవర్గంలో అక్టోబర్ నుంచి నవంబర్ వరకు, 141–డోన్ నియోజకవర్గంలో నవంబర్ నుంచి డిసెంబర్ వరకు ప్రతి శుక్రవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సదరు కార్యక్రమాల రోజుల్లో ప్రజా ప్రతినిధులు ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ సెలవులు వచ్చిన సందర్భంలో గురువారం లేదా శనివారం నిర్వహించే అవకాశం ఉంటుందని, అవసరమైతే సెలవు రోజుల్లో కూడా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి మండల, మున్సిపల్, కలెక్టరేట్ అధికారులు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆర్థిక, ఆర్థికేతర అంశాల్లో నంద్యాల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే స్థూల దేశీయోత్పత్తి సూచికల్లో 18వ స్థానం, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లలో మెరుగైన ప్రగతి నమోదు చేసినట్లు తెలిపారు. మండలాల్లో తాగునీటి, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అవసరమైన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు.

మూల్యాంకన విధుల పారితోషికం చెల్లింపులో జాప్యం తగదు.

-యబద్వేలు ఉదయం ప్రతినిధి.

పదవ తరగతి పరీక్షలు, మూల్యాంకన విధుల నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికాన్ని చెల్లించడంలో జాప్యం తగదని, తక్షణమే చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం కడపలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో డిఇఒ షేక్ శంషుద్దీన్ ను కలిసి యుటిఎఫ్ జిల్లా శాఖ పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పరీక్షలు, మూల్యాంకనం పూర్తయి రెండు మాసాలు కావస్తున్నా, పరీక్షల విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్స్ కు అలాగే మూల్యాంకన విధులు నిర్వహించిన చీఫ్ ఎగ్జామినర్స్, అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంట్లకు చెల్లించాల్సిన పారితోషికాన్ని చెల్లించకపోవడం తగదన్నారు. ఉపాధ్యాయులు వేసవి తీవ్రతను ఎదుర్కొంటూ సుదూర ప్రాంతాల నుండి వ్యయప్రయాసలకోర్చి విధులు నిర్వహించినప్పటికీ వారికి చెల్లించాల్సిన పారితోషికాన్ని సకాలంలో చెల్లించకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల అయినప్పటికీ పారితోషికం చెల్లించకపోవడం అధికారుల నిర్లక్ష్యమేనన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పదవ తరగతి విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికాన్ని చెల్లించారని పేర్కొన్నారు. కడప జిల్లాలో మాత్రం చెల్లింపులు లేవన్నారు. అలాగే గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులకు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పారితోషికాన్ని చెల్లించలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యా శాఖాధికారి స్పందించి తక్షణం చెల్లింపులకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి విడుదలైన బడ్జెట్ మేరకు తక్షణమే ఉపాధ్యాయులకు పారితోషికం చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని, రెండు మూడు రోజుల్లోనే ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ చేస్తామని, గత ఏడాదికి సంబంధించిన పరీక్షా విధుల పారితోషికం చెల్లింపుకు సంబంధించి బడ్జెట్ కొరకు ప్రభుత్వానికి లేఖ రాశామని, నిధులు రాగానే వాటిని కూడా చెల్లిస్తామని తెలిపారు.

దొంకంద్ర రైల్వే మంత్రితో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు భేటీ
పల్నాడు ప్రాంత రైల్వే సమస్యలపై కీలక వినతులు

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 11:

నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సోమవారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలిశారు. ఈ సందర్భంగా పల్నాడు ప్రాంత రైల్వే వ్యవస్థలో మార్పులు తీసుకురాగల మూడు కీలక ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రాలను మంత్రి కి సమర్పించారు.

1. పిడుగురాళ్ల - రామాయపట్నం కొత్త రైల్వే లైన్:
పల్నాడు ప్రాంతంలోని సిమెంట్, సున్నపురాయి, వ్యవసాయ మరియు లాజిస్టిక్స్ రంగాలు అంతర్జాతీయ స్థాయికి ఎదగాలంటే రామాయపట్నం పోర్టుతో అనుసంధానం అత్యంత కీలకమని ఎంపీ వివరించారు. ఇందుకోసం కొత్త రైల్వే లైన్ నిర్మించాలని కోరారు. దీనివల్ల రవాణా ఖర్చులు తగ్గి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.

2. విజయవాడ - బెంగళూరు వందే భారత్ ఎక్స్‌ప్రెస్:
పల్నాడు జిల్లా నుండి నిత్యం వేలాది మంది ఐటీ ఉద్యోగులు, విద్యార్థులు బెంగళూరుకు ప్రయాణిస్తున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణ సమయాన్ని తగ్గించి అత్యున్నత సౌకర్యాలు అందించేలా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభించేలా చొరవ తీసుకోవాలని కోరారు.

3. నడికుడి, పిడుగురాళ్లలో సూపర్‌ఫాస్ట్ రైళ్ల స్టాపేజ్:
ప్రజల సౌకర్యార్థం సికింద్రాబాద్ – తిరుపతి వందే భారత్ (20701) మరియు లింగంపల్లి – విజయవాడ ఎక్స్‌ప్రెస్ (12796) రైళ్లను నడికుడి లేదా పిడుగురాళ్ల స్టేషన్లలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని, పల్నాడు ప్రాంత రైల్వే అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎంపీ వెల్లడించారు.

శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవంలో పాల్గొన్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేలు నియోజకవర్గం బి.కోడూరు మండలం, గుంతపల్లె గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న సోమవారం శ్రీ పోలేరమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్య నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మున్నెల్లి ఎల్.ఎస్.పి డ్యామ్ వైస్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి,సానేపల్లి భాస్కర్ రెడ్డి, మోహన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నాగూరు రాఘవ రెడ్డి, శేఖర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రామసుబ్బారెడ్డి, హర్షల ఆహ్వానం మేరకు విచ్చేసిన మంచూరు సూర్య నారాయణ రెడ్డి గారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో, పాడి పంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించి ఆశీస్సులు పొందారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

ఎస్సీ హోదా కోసం కదం తొక్కిన దళిత క్రైస్తవులు

వేలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించిన దళిత క్రైస్తవులు

మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన దళిత క్రైస్తవులు

సహనం కోల్పోతే ఇక సమరమే!: దళిత ప్రజాసంఘాలు వెల్లడి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో క్రైస్తవులుగా ఉన్న దళితులను ఎస్సీలుగానే కొనసాగించాలని కోరుతూ... సోమవారం ఎమ్మిగనూరు నియోజకవర్గ పాస్టర్ల కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాదిమంది దళిత క్రైస్తవులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేశారు. ముందుగా దళిత క్రైస్తవులు, దళిత సంఘాల నేతలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పట్టణంలోని యం.బి.చర్చి నుండి మండల తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పురవీధులను నినాదాలతో హోరోత్తించారు. అంబేద్కర్ సర్కిల్ కు చేరుకొని రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం టౌన్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ ఎలీషా,రూరల్ పాస్టర్ల కమిటి అధ్యక్షులు పాస్టర్ యోహాను, ఎం.బి.యెరూషలేము చర్చి పాస్టర్ రెవరెండ్ జయరాజు బండెల ఆధ్వర్యంలో వారి అధ్యక్షతన జరిగింది. మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి తహశీల్దార్ బి. శ్రీనివాసులు కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... దళితులు క్రైస్తవం, ఇస్లాం మతం మారినంత మాత్రాన కులం మారడం లేదని, సామాజిక అసమానతలు తొలగిపోలేదని చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో గౌరవ సుప్రీంకోర్టు చర్చికి వెళ్లే దళితులకు రిజర్వేషన్ల వర్తించవని, ఎస్సీ కోల్పోతారని తీర్పు ఇవ్వడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందన్నారు. దళితులకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14,15,25 లు ఎందుకు ఉన్నాయే అర్థం కావడంలేదని ప్రశ్నించారు. దళితులకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. అగ్రకులాలు మతం మారితే వారి కులం మారదు, ఎస్టీలు సైతం మతం మారితే ఎస్టీలుగానే పరిగణిస్తున్నప్పుడు దళితులకు మాత్రమే ఈ షరతు విధించడం ఎంతవరకు న్యాయమని ఆవేదన చెందారు. నాడు గుడిలోకి రానివ్వకుండా, నేడు చర్చికి పోనివ్వకుండా చేస్తున్నారు. మేము ఏ దేవుని మొక్కాలని ప్రశ్నించారు.ఎస్సీలు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు.1950 లో జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తరంలోని వివక్షాత్మక నిబంధనలను రద్దు చేయాలని, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునర్విచారణకు రాజ్యాంగ పెంచుకు పంపాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు గారు దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించేలా అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఎస్సీ హోదాపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తే... గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. సహనం కోల్పోతే సమరానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దళిత క్రైస్తవులపై దాడులు జరిగితే సహించేది లేదని, మౌనం వీడి దళిత క్రైస్తవులు సత్తాను చాటుతామన్నారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కోసం ఐక్య ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీలు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్), మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్), మాల మహానాడు, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్(ఏఐసిసి),

సిపిఐ,వైయస్సార్సీపి, ఎం.ఈ. ఎఫ్,న్యాయవాదులు, డా.బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి,నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (ఎన్.సి.సి), రన్ ఫర్ జీసస్ కమిటి, దళిత రచయితల సంఘం (దరసం), జై భీమ్ ఎమ్మార్పీఎస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేడ,బుడగ జంగం హక్కుల పోరాట సమితి, ఎంపీజే, పూలే – అంబేద్కర్ ఐడియాలజీ కమిటి, బి.ఎస్.ఎస్., పూలే,అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటి, ఆంధ్రప్రదేశ్ దళిత వాడల అభివృద్ధి కమిటి ప్రతినిధులు పాల్గొని ప్రసంగించారు. దళిత క్రైస్తవ ఉద్యమానికి, పాస్టర్ల కమిటీకి సంఘీభావం తెలియజేసి మద్దతును ప్రకటించారు.

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 11:

పల్నాడు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నరసరావుపేటలోని గుంటూరు రోడ్డులో గల ఎమ్మెల్యే కార్యాలయంలో వికలాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు చేతుల మీదుగా నలుగురు వికలాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా సైకిళ్లు అందుకున్న వారిలో 1.వాళ్లేం యోగమ్మ, ఏల్చూరు గ్రామం, 2.కుమ్మరి కుంట బంగారయ్య, 5వ వార్డు, క్రిస్టియన్ పాలెం, 3.మాడిశెట్టి నాగేంద్రరావు,5వ వార్డు, క్రిస్టియన్ పాలెం, 4.కటికల పూర్ణయ్య నరసరావుపేట వారికి అంద చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ, వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వారి స్వయం ఉపాధికి, సంచారానికి అవసరమైన సదుపాయాలు కల్పించడం తమ ప్రథమ కర్తవ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులు, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ట్రై సైకిళ్లు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

టీడీపీ సభ్యత్వ ప్రమాద బీమా కింద మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ధృవపత్రాలు అందజేసిన బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు మండలం లో తెలుగుదేశం పార్టీ సామాన్యులకు భరోసా కల్పించే పార్టీ అనే విషయం మరోసారి నిరూపితమైంది. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎమ్మిగనూరు మండలం బనవాసి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త మాల ఎర్రన్న అలాగే గోనేగండ్ల మండలం బి. అగ్రహారం గ్రామానికి చెందిన పి. చాంద్ భాషా గార్ల నామినీలు శ్రీమతి మాల మారెమ్మ కి మరియు శ్రీమతి పి. చాకినా బీకి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ప్రమాద బీమా నిధులు మంజూరయ్యాయి. బీమా కంపెనీ ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో రూ.5 లక్షల చొప్పున జమయ్యాయి. ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి మృతుల కుటుంబ సభ్యలకు నారా లోకేష్ సంఘీభావ సందేశ పత్రం మరియు బ్యాంకు నగదు జమ ధృవపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తల సంక్షేమం పట్ల తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. సకాలంలో పార్టీ అధిష్ఠానానికి అవసరమైన వివరాలు పంపించడంతో ఈ ప్రమాద బీమా నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. అలాగే కార్యకర్తల కుటుంబాలకు ఈ బీమా నిధులు అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కి, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కి ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్, ప్రజాప్రతినిధులు, టీడీపీ మండల కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలలో ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



ఎమ్మిగనూరు పట్టణంలోని మచాని సోమప్ప జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (ఎంఎస్ జెడ్ పి హెచ్ బాలికల స్కూల్)లో పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినుల సన్మాన కార్యక్రమం మరియు పతకాలు, ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని దీపప్రజ్వలనతో ప్రారంభించి, మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎస్ఎస్సీ పరీక్షల్లో 550కు పైగా మరియు 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థినులను పతకాలు, ప్రశంసా పత్రాలతో సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేసిన 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక తమకు ఎంతో ఉపయోగపడిందని, ఉన్నత మార్కులు సాధించడంలో కీలక పాత్ర పోషించిందని తెలిపారు. విద్యార్థులను పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విద్యను ప్రభుత్వ పాఠశాలల ద్వారానే పొందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందే స్థాయికి చేరుకోవడం గొప్ప విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులు, మార్కెట్ యార్డు చైర్మన్, కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ చైర్మన్, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, టీడీపీ పార్లమెంట్ నాయకులు, పట్టణ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, క్లస్టర్ కన్వీనర్లు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కిషోర్ వికాసం విజయవంతం చేయాలి

రాయచోటి ,మే 11 :(ఉదయం ప్రతినిధి)

కిషోర్ వికాసం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం రాయచోటి పట్టణంలోనిర్వహించినకిశోరీ వికాసం – 2026 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా లక్ష్మి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూసోమవారం పట్టణంలోని సుందుపల్లి రోడ్ నందు గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ నందు మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిశోరి వికాసం–2026 బాల బాలికల వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాన్ని కిశోర బాలిక బాల బాలికల కోసం సద్వినియోగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి కిశోర బాల బాలికల సాధికారత మన అందరి బాధ్యత అని తెలియజేశారు.. బాల్య దశలో నేర్పించిన నాలుగు అక్షరాలే విద్యాభివృద్ధికి పునాది లాంటివని తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిబ్బంది టీచర్లు కిషోర్ బాల బాలికలకు శ్రద్ధ శక్తులతో ఆటల పాటలతో ఆ చిన్నారుల మనస్సును గెలుచుకోవాలని సూచించారు. సులత సులభతరమైన రీతిలో తినుబండారాలు ఇస్తూ ఉత్సాహంగా విద్యాభ్యాసం కొనసాగించాలని చెప్పారు. చిన్నారులను ఇంటి దగ్గర కూడా వారి తల్లిదండ్రులు నాలుగు అక్షరాలు నేర్పించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సూచనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో ఉన్న బాల బాలికలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధికారులు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..రాయలసీమ స్కూల్ సుబ్బారెడ్డి పార్తివదేహానికి డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ నివాళులు అర్పించారు.అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణం కాలనీ నందు నివసించు రాయలసీమ స్కూల్ సుబ్బారెడ్డి అనారోగ్య సమస్య తో బాధపడుతూ సోమవారం మరణించాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి మృతుడి స్వగృహంనకు చేరుకొని సంతాపం తెలియచేసారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

శ్రీశ్రీశ్రీ హనుమాన్ జన్మదినోత్సవ మహోత్సవానికి మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆహ్వానం

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలోని హనుమాన్ నగర్‌లో గల శ్రీశ్రీశ్రీ వజ్ర అభయ నవరూప ఆంజనేయ స్వామి దేవాలయంలో వైశాఖ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతున్న శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ మహోత్సవ కార్యక్రమాలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక పట్టణ శ్రీ హనుమాన్ జన్మదినోత్సవ కమిటీ మరియు ఆలయ జీర్ణోద్ధారణ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శ్రీమతి బుట్టా రేణుక గారిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి, 12-05-2026 మంగళవారం ఉదయం 7:30 గంటల నుండి దేవాలయంలో నిర్వహించనున్న శ్రీ గణపతి, లక్ష్మీదేవి, సరస్వతి దేవి మరియు శ్రీ సీతారాముల అభిషేకం, శ్రీ ఆంజనేయస్వామి ఆకుపూజ, అభిషేకం, సింధూర అర్చన వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరై భక్తులను ఆశీర్వదించాలని కోరారు.అలాగే మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్న మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 4 గంటలకు జరగనున్న బ్రహ్మాండమైన శోభాయాత్రలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.శ్రీశ్రీశ్రీ హనుమాన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ అభివృద్ధి మరియు జీర్ణోద్ధారణ పనులను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ సభ్యుల సేవలను శ్రీమతి బుట్టా రేణుక గారు అభినందించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగ జిల్లా అధ్యక్షులు యం కె శివప్రసాద్, ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసి రెడ్డి, పట్టణ కార్యదర్శి జేరుబండి రఘువీర,కమిటీ సభ్యులు,భక్తులు, స్థానిక ప్రముఖులు మరియు ఆలయ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సమ్మర్ క్యాంపుల నిర్వహణ: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్

నిత్యం పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులకు ఒత్తిడి కలగకుండా,వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి సామర్థ్యాన్ని పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం నుండి ఈ నెల 17 వరకు నిర్వహించనున్న విద్యా వారోత్సవాల సందర్భంగా సిరిసిల్ల పట్టణం గీతానగర్ లోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపు ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా వ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు క్షేత్ర స్థాయిలో వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యా వారోత్సవాలు నిర్వహించడానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈరోజు జిల్లాలోని 9 పీఎంశ్రీ పాఠశాలలతో పాటు, కేజీబీవీ రుద్రంగి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజువారీగా ఈరోజు నుండి 17 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్, మండల విద్యాధికారి రఘుపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి... ఏవో సురేష్ బాబు

తుగ్గలి:ఉదయం న్యూస్:

నకిలీ విత్తనాల పట్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.సోమవారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న దశలో మార్కెట్ నందు లభించే నకిలీ విత్తనాలను కొనుగోలు చేయరాదని ఆయన రైతులకు సూచించారు.ఒకవేళ రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తే రసీదులు తీసుకొని వాటిని భద్రపరుచుకోవాలని ఏవో తెలియజేశారు.అదేవిధంగా మండలంలో యూరియా కొరత లేదని, గ్రామాల పరిధిలోని గల రైతు సేవా కేంద్రాల యందు తగినంత యూరియా అందుబాటులో ఉన్నదని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రైతులకు కొరకు రైతు పనిముట్లు అందుబాటులో ఉన్నాయని,కావలసిన రైతులు రైతు సేవ కేంద్రాల యందు ఆన్లైన్ నందు నమోదు చేసుకోవాలని ఆయన తెలియజేసారు.మండల వ్యాప్తంగా రైతు విశిష్ట సంఖ్య పొందని రైతులు ఉన్నారని, వారు వెంటనే తమ పరిధిలోని గల రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి రైతు విశిష్ట సంఖ్యను చేయించుకోవాలని ఆయన తెలియజేశారు.రైతు విశిష్ట సంఖ్య కలిగిన రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు మఠం దేవస్థానికి ఫ్రిజ్ వితరణ

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మం గారి మఠం లోని స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యాజమాన్యం వారు జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి మఠంనకు సోమవారం నాడు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు ఆదేశాల మేరకు మంచినీటి ఫ్రిజ్ ను దేవస్థానముకు అందజేశారు ఈ కార్యక్రమాన్ని మఠాధిపతుల వారు స్వయంగా వేద పండితులతో పూజ కార్యక్రమాలు నిర్వహించి మేనేజర్ ఈశ్వరయ్య చారి సమక్షం లో ఫ్రిజ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు దాహర్థిని తీర్చడం కోసం మంచి నీటి ఫ్రిజ్ ను అందచేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మఠం సిబ్బంది పాల్గొన్నారు

ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు వారు మఠం దేవస్థానికి ఫ్రిజ్ వితరణ

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మం గారి మఠం లోని స్థానిక ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంకు యాజమాన్యం వారు జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వాములవారి మఠంనకు సోమవారం నాడు మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల వారు ఆదేశాల మేరకు మంచినీటి ఫ్రిజ్ ను దేవస్థానముకు అందజేశారు ఈ కార్యక్రమాన్ని మఠాధిపతుల వారు స్వయంగా వేద పండితులతో పూజ కార్యక్రమాలు నిర్వహించి మేనేజర్ ఈశ్వరయ్య చారి సమక్షం లో ఫ్రిజ్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం వేసవిని దృష్టిలో ఉంచుకొని భక్తులకు దాహర్థిని తీర్చడం కోసం మంచి నీటి ఫ్రిజ్ ను అందచేయడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది మఠం సిబ్బంది పాల్గొన్నారు

కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ

సత్తెనపల్లి,ఉదయం న్యూస్,మే 11:

పిడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ మహాసభ పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని అరండలపేట యూనియన్ ఆఫీస్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. పీడబ్ల్యుడి వర్క్ షాప్ అండ్ కెనాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి పట్టణానికి చెందిన కంబాల శ్రీనివాస్ ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ, వర్క్ చార్జింగ్ సిబ్బంది సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నది కెనాల్స్ వర్కర్స్ యూనియన్ అని శ్రీనివాస్ గుర్తు చేశారు. శ్రీనివాస్ ఎన్ని కావటం పట్ల కెనాల్ వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి డివిజన్ గౌరవాధ్యక్షులు స్థానిక న్యాయవాది నరిశెటి వేణుగోపాల్, ఎఐటియుసి సత్తెనపల్లి నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఈసిరెడ్డి అంజిరెడ్డి, ఏపీఎస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు యల్లమంద, మస్తాన్ వలి, యేసయ్య, భాస్కర్, కిరణ్, ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, వల్లెం లక్ష్మీ చెన్నకేశవ, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు డీ.ఆర్. మస్తాన్, పోకల శంకర్, సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గం కార్యదర్శి ముసునూర్ రమేష్, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు ఎస్ఎమ్ సుభాని, జిల్లా నాయకులు జె విజయ ప్రసాద్, ఎం అప్పారావు, కే సురేష్. టి రాజు, ఎస్ టి యు సత్తెనపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు పి వెంకయ్య, ఎస్ సుభాని, ప్రజా చైతన్య భారతి ఉపాధ్యక్షులు పి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె. ప్రేమ్ కుమార్, ప్రభుత్వ వైద్యశాల శానిటరీ అండ్ సెక్యూరిటీ గార్డుల వర్కర్స్ యూనియన్ నాయకులు రాము, జోసఫ్, శేఖరు, అన్నమ్మ, భారతి, భవాని, పట్టణ ప్రముఖులు తాండవ కృష్ణ, కే వెంకటేశ్వరరావు, ఎం వెంకటరావు, జర్నలిస్ట్ యూనియన్ పల్నాడు జిల్లా నాయకులు ఎస్ కె. సైదా, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎం ఏడుకొండలు, బి. సంగీతారావు, ఏపీఎస్ఆర్టీసీ హయ్యర్ బస్ డైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సత్తెనపల్లి డిపో అధ్యక్షులు కొలుసు యలమంద, కోశాధికారి టీ. ప్రదీప్ చంద్ర, యూత్ నాయకులు టి. తిరుపతిరావు, ఏ. కోటేశ్వరరావు, తదితరులు కంబాల శ్రీనివాస్ కు అభినందనలు తెలియజేశారు.

వైయస్సార్ కడప జిల్లాలో...

పదో శతాబ్దం నాటి అరుదైన విగ్రహాలు లభ్యం ...

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

కడప–రాయచోటి రహదారి మధ్య శేషాచల అడవుల్లోని సిద్ధమల్లేశ్వర స్వామి ఆలయానికి ఉత్తర దిశలో గుంటముల చెరువు దగ్గర పదో శతాబ్దం నాటి అరుదైన విరిగిన స్థితిలో ఉన్న ఒక శిరస్సు, స్త్రీ మూర్తి మొండెం , ఒక శైవ మూర్తి విగ్రహాలను గుర్తించి వెలుగులోకి తెచ్చినట్లు మైదుకూరుకు చెందిన రచయిత,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ ఆదివారం మీడియాకు తెలిపారు.విగ్రహాల వివరాలు... శైవ మూర్తి (పాలేటయ్య)... స్థానికులు 'పాలేటయ్య' అని పిలిచే ఈ విగ్రహం పూర్తిగా పుట్ట మట్టిలో కలిసిపోయి ఉందన్నారు. విగ్రహం ఎడమ చేతిలో డమరుకం, తలపై కరండ మకుటం ఉన్నాయని, కుడి చేయి కాలక్రమేణా అంతరించిపోయిందని రమేష్ చెప్పారు. శివ శిరస్సు... ప్రశాంతమైన ధ్యాన ముద్రలో ఉన్న ఒక విగ్రహ శిరస్సు లభించిందని వివరించారు. ఈ తలకు ఎడమవైపున తలక్రిందులుగా ఉన్న త్రిశూలం ఉండటం విశేషమని కళు మూసుకుని ఉన్న ఈ ముఖ కవళికలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయని తెలిపారు.

స్త్రీ మూర్తి (యోగిని)... స్థానికులు 'పాలేటమ్మ'గా పిలిచే ఈ విగ్రహంలో తల భాగం లేదు, కేవలం మొండెం మాత్రమే లభ్యమైందన్నారు. యోగాసనంలో కూర్చుని ఉన్న ఈ మూర్తి, రెండు చేతులను ఉదరంపై ఉంచి యోగ ముద్రలో ఉందని చెప్పారు. చేతులలో ఏముందనేది రాయి అరిగిపోవడం వల్ల స్పష్టంగా తెలియడం లేదని వివరించారు.నిపుణుల ధృవీకరణ... లభ్యమైన శిరస్సు మరియు స్త్రీ మొండెం రెండు వేరువేరు విగ్రహాలకు చెందినవని 'కొత్త తెలంగాణ చరిత్ర బృందం' వ్యవస్థాపక అధ్యక్షుడు శ్రీరామోజు హరగోపాల్ ధృవీకరించారు. ఇవి పదో శతాబ్దం నాటివని మైసూర్ విశ్రాంత పురావస్తు అధికారి విజయ్ కుమార్, విజయవాడ పురావస్తు అధికారి శివకుమార్ స్పష్టం చేసినట్లు రమేష్ వెల్లడించారు.

ఈ విగ్రహాల గురించి చింతకొమ్మదిన్నే మండలం కొలుములపల్లి పంచాయితీ లింగారెడ్డి పల్లె నివాసి, సిద్ధమల్లేశ్వర ఆలయాభివృద్ధి వ్యవస్థాపకులు చెన్నంరెడ్డి నాగ మల్లారెడ్డి సమాచారం అందించారని, ఈ ప్రాంతంలో మరిన్ని పరిశోధనలు చేసి పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తానని రమేష్ తెలిపారు.

శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న రెడ్యం.

వై.ఎస్. జగన్ ముఖ్యమంత్రి అయితే... మొక్కులు చెల్లించుకుంటానన్న రెడ్యం.

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

హైదరాబాద్, జూబ్లీహిల్స్ లోని శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లిని వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి సోమవారం దర్శించుకున్నారు. మాటకు, మనుషులకు విలువనిచ్చే, చెప్పిన మాటకు కట్టుబడే ప్రజానేత వైయస్సార్ సిపి చీఫ్, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రి అయితే తాను మొక్కుకున్నట్లు మొక్కులు చెల్లించుకుంటానని రెడ్యం ప్రార్థించారు. ప్రజలు, రైతాంగం తెలుగు రాష్ట్రాల్లో సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు రెడ్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నేతలు రెడ్యం నాగేశ్వర్ రెడ్డి, మునెల్లి సుబ్బరాయుడు, కడప గురు ప్రసాద్,రెడ్యం శ్రీకాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు ఇచ్చిన గురువులకు బంగారు నాణేలు అందించిన ఇంటర్నేషనల్ లాయర్

ఉదయం న్యూస్ వనపర్తి.

శ్రీ సరస్వతి శిషుమందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణవనపర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిషుమందిర్ ఉన్నత పాఠశాలలో 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఈరోజు, 10 మే 2026న ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ లాయర్ మరియు డైరెక్టర్ ఫర్ ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ డాక్టర్ కరణం రాజేష్ కుమార్ తమకు బంగారు భవిష్యత్తును అందించిన గురువుల పట్ల సూచకంగా మాతాజీ ఆచార్యులకు +ా జువెల్లర్స్ బంగారు నాణేలను అందజేశారు. అలాగే విద్యార్థుల అవసరార్థం పాఠశాలలో ఇన్వర్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. కిషోర్ కుమార్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాస్ రెడ్డి మాతాజీ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.మన పాఠశాల నుండి ఎంతో మంది విద్యార్థులు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగులు మరియు అధికారులు గా ఎదగడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద రచించిన లి"కర్మయోగం"లి మరియు"హిందూ మతం -- ఒక అవగాహన పుస్తకాలను పూర్వ విద్యార్థి ఎ. శ్రావణ్ కుమార్ ఆచార్యులకు మరియు విద్యార్థులకు అందజేశారు.అలాగే భారత శిశుమందిర్ పాఠశాల పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి అందరూ సహకరించాలని కోరారు. భారతదేశ అభివృద్ధి చెందడంలో శిశుమందిర్ పాఠశాలలు మరియు విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.2047 సంవత్సరానికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మోదీ బంగారాన్ని ఎందుకు కొనొద్దంటున్నారు?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం నాటి హైదరాబాద్ పర్యటన సాంతం ఆసక్తికరంగానే సాగింది. తెలంగాణ పర్యటనకు వచ్చిన మోదీ హైదరాబాద్ లో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇంటికి వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఇక బీజేపీ తెలంగాణ శాఖ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించిన మోదీ బంగారం కొనొద్దంటూ దేశ ప్రజలకు పిలుపునిచ్చి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. మోదీ నోట నుంచి బంగారం కొనొద్దన్న మాట విన్నంతనే..ఆ వ్యాఖ్యలు తెగ వైరల్ అయిపోయాయి.ఎందుకంటే దేశ ప్రజలు ఏం చేస్తే బాగుంటుందో చెప్పే బాధ్యత ప్రధానిగా మోదీకి ఉన్నా..మరీ బంగారం కొనొద్దంటూ జనానికి చెప్పడం ఒకింత వింతగానే ఉందన్న మాట అయితే బలంగానే వినిపిస్తోంది. అయినా

పొదువులో అన్నింటికంటే మెరుగైన మార్గం బంగారం కొనుగోలు. మరి అలాంటి బంగారాన్ని కొనొద్దంటూ మోదీ ఎందుకు చెప్పారు? దానికీ ఓ రీజనుంది. ఆ రీజనేమిటో మోదీనే వెల్లడించారు.బంగారం రేట్లు ఇటీవలి కాలంలో ఓ రేంజిలో మారిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంత స్థాయిలో బంగారం రేట్లు పెరిగాయి.

పీఎంజే జ్యువెల్లరీ కేసులో పురోగతి: పోలీసుల అదుపులో ఇద్దరు దుండగులు?

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కరీంనగర్ కు చేరుకున్న కొన్ని పోలీస్ బృందాలుబెంగాల్ లో నిందితుడిని పట్టుకుని కరీంనగర్ కు ఆదివారం తీసుకువచ్చిన పోలీసులు..

నిందితుడి ద్వారా మిగతా వారి అచూకీ కోసం కూపీ లాగుతున్న పోలీసులు.కరీంనగర్ నుంచి ధర్మపురి మీదుగా పారిపోతుండగా వాడిన సెల్ ఫోన్ ను మద్దునూర్ వద్ద పగులగొట్టిన దుండగులు.

మద్దునూర్ వద్ద యువకులకు లభించిన మోబైల్ ఫోన్.పోలీసులకు సెల్ ఫోన్ అప్పగించిన యువకులుఫోన్ లో కీలక ఆధారాలు దొరికినట్లుగా సమాచారంవారం రోజులుగా నిందితుల కోసంపశ్చిమ బెంగాల్,బీహార్, ఛత్తీస్గఢ్,మహారాష్ట్ర, రాజస్థాన్ ఐదు రాష్ట్రాల్లో కొనసాగుతున్న పోలీసుల గాలింపు.ఇద్దరూ నిందితులతో పాటు,పీఎంజే నగల దుకాణంలో దోపిడీ చేసిన బంగారం కొనుగోలు చేసిన వ్యాపారినీ పట్టుకున్న పోలీసులు..

కొంత సొత్తు రికవరీ అయినట్టు సమాచారం.

పాత నేరస్థుల డాటా బేస్ తో సరిపోల్చుకుంటూ కొనసాగుతున్న దర్యాప్తు పోలీసులకు చిక్కిన ప్రధాన నిందితుడితో పాటు,మరో దుండగుడు.

మరో ముగ్గురుదోపిడీ దొంగల కోసం కొనసాగుతున్న ముమ్మర గాలింపు.

లింగంగుంట్ల రజతోత్సవ మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి జన్మదిన వేడుకలు

నరసరావుపేట, ఉదయం న్యూస్, మే 11:

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లింగంగుంట్ల లోని పల్నాడు జిల్లా ఎస్పీ ఆఫీసు ఎదురుగల గ్రామ రజతోత్సవ మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి స్వగృహంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ముందుగా అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ఆయన అభిమానులకు పంచిపెట్టారు. మాజీ సర్పంచ్ పొన్నపాటి ఈశ్వరరెడ్డి ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంతే కాక, ఆయన నరసరావుపేట కళా వేదిక అధ్యక్షులు కూడా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా హీరో కృష్ణ – మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షులు ఎం డి. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లింగంగుంట్ల మాజీ సర్పంచ్ పొన్నపాటి విజయ కృష్ణారెడ్డి తో పాటు హీరో కృష్ణ, మహేష్ బాబు అభిమానులు షేక్. నబీబాజీ, మన్నేపల్లి శ్రీనివాసరావు, బి. మస్తాన్ రావు, షేక్. నాగుర్ వలి, సాగర్, డి.నాగేశ్వరరావు, చింతలపాటి చిన్నికృష్ణ, షేక్. అబ్దుల్ సలాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అవకాశవాద రాజకీయాలను కడప ప్రజలు తిప్పికొట్టాలి

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

రాష్ట్రంలో బీజేపీ, మతోన్మాద శక్తులు అమలు చేస్తున్న అవకాశవాద రాజకీయాలను కడప ప్రజలు అప్రమత్తంగా గమనించాలని, ప్రజల అసలు సమస్యలను పక్కదారి పట్టించే కుట్రలకు లోనుకావద్దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారుఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.దేశవ్యాప్తంగా ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందడమే బీజేపీ ప్రధాన అజెండాగా మారిందన్నారు. నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, కేంద్రం ఇచ్చిన హామీల అమలు వంటి కీలక అంశాలపై సమాధానం చెప్పలేని పరిస్థితిలో ప్రజల దృష్టిని మళ్లించేందుకు మత రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.2018లో బీజేపీ ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన రాయలసీమ డిక్లరేషన్ ఇప్పటివరకు అమలు కాలేదని, కడప ఉక్కు కర్మాగారం ఏర్పాటు హామీ పూర్తిగా గాలిలో కలిసిపోయిందని గుర్తుచేశారు. విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ప్రత్యేక హోదా, రైల్వే జోన్, పోలవరం నిధులు, పరిశ్రమల ఏర్పాటు వంటి అంశాలపై ప్రజలకు సమాధానం చెప్పకుండా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టడం దుర్మార్గ రాజకీయమన్నారు.కడప నగరంలో కావాలనే శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా కొన్ని మతోన్మాద శక్తులు వ్యవహరిస్తున్నాయని తప్పుపట్టారు. గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో చంద్రబాబు.. కడపలోని అల్మాస్‌పేట సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్‌గా అభివృద్ధి చేస్తామని బహిరంగ సభలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. అనంతరం కడప కార్పొరేషన్ కూడా ఈ అంశంపై చర్చించి రాష్ట్ర ప్రభుత్వానికి అధికారిక ప్రతిపాదనలు పంపిందన్నారు.ఇప్పుడు అదే అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం మతోన్మాద శక్తులు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉన్న పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు కావాలనే ఉద్రిక్తతలను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. కడప నగరంలో సామరస్య వాతావరణాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని

కడపలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను చల్లార్చాలని, అన్ని వర్గాల ప్రజలతో చర్చలు జరిపి మత సామరస్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. కుట్రపూరితంగా ప్రజలను రెచ్చగొట్టే శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రభుత్వం విఫలమైతే దాని పూర్తి బాధ్యత చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానిదేనని ఈశ్వరయ్య హెచ్చరించారు.ప్రజలు మతం, కులం పేరుతో విడిపోకుండా ప్రజాస్వామ్య, లౌకిక విలువలను కాపాడాలని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపైనే రాజకీయ చర్చలు జరగాలని కోరారు.

బంగారు భవిష్యత్తు ఇచ్చిన గురువులకు బంగారు నాణేలు అందించిన ఇంటర్నేషనల్ లాయర్

ఉదయం న్యూస్ వనపర్తి.

శ్రీ సరస్వతి శిషుమందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహణవనపర్తి పట్టణంలోని శ్రీ సరస్వతి శిషుమందిర్ ఉన్నత పాఠశాలలో 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఈరోజు, 10 మే 2026న ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ లాయర్ మరియు డైరెక్టర్ ఫర్ ఇంటర్నేషనల్ లీగల్ ప్రాసెసింగ్ యూనిట్ డాక్టర్ కరణం రాజేష్ కుమార్ తమకు బంగారు భవిష్యత్తును అందించిన గురువుల పట్ల సూచకంగా మాతాజీ ఆచార్యులకు GRT జువెల్లర్స్ బంగారు నాణేలను అందజేశారు. అలాగే విద్యార్థుల అవసరార్థం పాఠశాలలో ఇన్వర్టర్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి. కిషోర్ కుమార్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎం. శ్రీనివాస్ రెడ్డి మాతాజీ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.మన పాఠశాల నుండి ఎంతో మంది విద్యార్థులు రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ఉపాధ్యాయులు, ఉన్నత ఉద్యోగులు మరియు అధికారులు గా ఎదగడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద రచించిన లి"కర్మయోగం"లి మరియు"హిందూ మతం -- ఒక అవగాహన పుస్తకాలను పూర్వ విద్యార్థి ఎ. శ్రావణ్ కుమార్ ఆచార్యులకు మరియు విద్యార్థులకు అందజేశారు.అలాగే భారత శిశుమందిర్ పాఠశాల పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావడానికి అందరూ సహకరించాలని కోరారు. భారతదేశ అభివృద్ధి చెందడంలో శిశుమందిర్ పాఠశాలలు మరియు విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.2047 సంవత్సరానికి అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ద

బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహా

అర్ధరాత్రి 2 గం.లకు అందిన సమాచారంపై స్పందన

వెల్దుర్తి, ఉదయం న్యూస్, మే 11:

పల్నాడు జిల్లా మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం వెల్దుర్తి మండల పరిధిలోని రామచంద్రాపురం తండాలో ఒక బాల్య వివాహాన్ని ఇంచార్జ్ కలెక్టర్ సంజన సింహా సకాలంలో స్పందించి, అధికారులను అప్రమత్తం చేయడం ద్వారా విజయవంతంగా అడ్డుకున్నారు. వివరాల్లోకి వెళితే రామచంద్రాపురం తండాలో ఒక మైనర్ బాలికకు వివాహం జరుగుతున్నట్లు అర్ధరాతి 2 గంటలకు సమాచారం అందుకున్న ఇంచార్జ్ కలెక్టర్, వెంటనే సంబంధిత అధికారులను క్షేత్రస్థాయికి వెళ్లాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్దుర్తి తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ఎస్.ఐ, ఐ.సి.డి.ఎస్ మరియు చైల్డ్‌లైన్ ప్రతినిధులు తక్షణమే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.?అధికారులు బాలిక వయస్సు ధృవీకరణ పత్రాలను పరిశీలించగా, వివాహానికి చట్టబద్ధమైన వయస్సు నిండలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో అధికారులు వెంటనే వివాహాన్ని నిలిపివేసి, బాలికను సంరక్షణలోకి తీసుకున్నారు. పిల్లల బంగారు భవిష్యత్తును నాశనం చేసే బాల్య వివాహాలను జరపవద్దని ఇంచార్జ్ కలెక్టర్ సంజనా సింహా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం వివాహానికి బాలికలకు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు నిండడం తప్పనిసరి అన్నారు. నిబంధనలు అతిక్రమించి బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులు, ఇందుకు సహకరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఉత్కంఠ పోరులో ఆర్సీబీ విజయం

ముంబయి ఇంటికి 8వ ఓటమితో ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమణ

రాయ్‌పుర్: ఐపీఎల్-19లో బెంగళూరు బలంగా పుంజుకుంది. ఆదివారం ఆఖరి బంతికి ఫలితం తేలిన మ్యాచ్‌లో ఆ జట్టు 2 వికెట్ల తేడాతో ముంబయిని ఓడించింది. మొదట ముంబయి.. భువనేశ్వర్ కుమార్ (4/23) ధాటికి 20 ఓవర్లలో 7 వికెట్లకు 166 పరుగులే చేసింది. తిలక్ (57; 42 బంతుల్లో 3x4, 2x6), నమన్ (47; 32 బంతుల్లో 5x4, 2x6) రాణించారు. ఛేదనలో కృనాల్ (73; 46 బంతుల్లో 4x4, 5x6) మెరుపులతో బెంగళూరు 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. బోష్ (4/26), దీపక్ చాహర్ (2/33) విజృంభించినా.. ముంబయిని గెలిపించలేకపోయారు. కెప్టెన్ హార్దిక్ పాండ్య గాయం నుంచి కోలుకోకపోవడంతో ఈ మ్యాచ్‌లోనూ ముంబయిని సూర్యకుమారే నడిపించాడు. ఛేదనలో బెంగళూరు కూడా తడబడింది. తొలి ఓవర్లోనే ఆ జట్టుకు పెద్ద షాక్ తగిలింది. గత మ్యాచ్‌లో లఖ్‌నవూపై డకౌట్ అయిన స్టార్ బ్యాటర్ కోహ్లి.. మరోసారి సున్నాకే వెనుదిరిగాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో కోహ్లి షాట్ ఆడగా.. మిడాఫ్‌లో రాజ్ బవా డైవింగ్ క్యాచ్ పట్టేశాడు. తర్వాత పడిక్కల్ (12)ను పెవిలియన్ చేర్చి ఆర్సీబీని దీపక్ చాహర్ మరో దెబ్బ కొట్టాడు. కెప్టెన్ పాటీదార్ (8) సైతం నిలవకపోవడంతో బెంగళూరు 5.1 ఓవర్లకు 39/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో బెతెల్, కృనాల్ జట్టును ఆదుకున్నారు. దూకుడుగా ఆడకపోయినా.. ఒకటి రెండు పరుగులు తీస్తూ స్కోరు పెంచారు. కుదురుకున్నాక కృనాల్ షాట్లకు దిగడంతో ఆర్సీబీ 10 ఓవర్లకు 74/3తో లక్ష్యం దిశగా సాగింది. కీలక సమయంలో బెతెల్ (27) ఔట్ కావడం, సాధించాల్సిన రన్‌రేట్ పెరగడంతో ఆర్సీబీ ఒత్తిడిలో పడింది. కానీ పట్టువదలకుండా ఆడిన కృనాల్.. జితేశ్‌తో కలిసి బెంగళూరును విజయపథంలో నడిపించాడు. ఈ క్రమంలోనే అతడు 32 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. ఒకవైపు కాలు పట్టేసినా కృనాల్ తగ్గలేదు. మెరుపు షాట్లతో ఆర్సీబీని విజయానికి చేరువ చేశాడు. కానీ అతడు కీలక సమయంలో ఔట్ కావడంతో ఉత్కంఠ నెలకొంది. రాజ్ బవా వేసిన చివరి ఓవర్లో ఆర్సీబీ 15 పరుగులు చేయాల్సి వచ్చింది. తొలి మూడు బంతుల్లో (1 నోబాల్, 2 వైడ్లు సహా) 5 పరుగులు చేసిన ఆర్సీబీ.. రొమారియో షెపర్డ్ (4; 11 బంతుల్లో) వికెట్ కోల్పోయింది. 3 బంతుల్లో 10 పరుగులు అవసరమైన స్థితిలో.. నాలుగో బంతికి భువనేశ్వర్ (7 నాటౌట్) సిక్స్ బాదడంతో సమీకరణం 2 బంతుల్లో 4 పరుగులుగా మారింది. అయిదో బంతికి భువి సింగిల్ తీయగా.. చివరి బంతికి రసిఖ్ (3 నాటౌట్) రెండు పరుగులు రాబట్టడంతో ఆర్సీబీ ఉత్కంఠభరిత విజయాన్ని అందుకుంది.

భువనేశ్వర్ ధాటికి..:

అంతకుముందు భువనేశ్వర్ విజృంభించడంతో ముంబయి ఒక మోస్తరు స్కోరుకే పరిమితమైంది. ఆ జట్టు ఇన్నింగ్స్ ఆరంభమైన తీరే పేలవం. ఈ సీజన్లో గొప్ప ఫామ్‌లో ఉన్న భువి దెబ్బకు ముంబయి దారుణంగా తడబడింది. తొలి ఓవర్లోనే రికెల్టన్ (2)ను ఔట్ చేసిన ఈ పేసర్.. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో ముంబయికి డబుల్ షాక్ ఇచ్చాడు. జోరు మీద కనిపించిన రోహిత్ (22; 10 బంతుల్లో 2x4, 2x6)ను భువి నకుల్ బంతితో బుట్టలో వేశాడు. వైఫల్యాలను కొనసాగిస్తూ సూర్యకుమార్ (0) తొలి బంతికే పెవిలియన్ చేరాడు. 3 ఓవర్లకు 28/3తో ముంబయి కష్టాల్లో పడిపోయింది. ఈ స్థితిలో నమన్ ధీర్, తిలక్ వర్మ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. దీంతో 10 ఓవర్లకు 88/3తో ముంబయి కోలుకుంది. కానీ రెండు ఓవర్ల వ్యవధిలో నమన్ ధీర్, జాక్స్ (10) ఔటైపోవడం, అర్ధసెంచరీ తర్వాత తిలక్ కూడా భువి బౌలింగ్‌లో వెనుదిరగడంతో ఆ జట్టు 170లోపు స్కోరుకే పరిమితమైంది.

లఖ్‌నవూపై చెన్నై విజయం

ఉర్విల్ పటేల్ విధ్వంసం.. ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన లఖ్‌నవూ

చెన్నై: చెన్నై సూపర్‌కింగ్స్ అదరగొట్టింది. ఉర్విల్ పటేల్ (65; 23 బంతుల్లో 2x4, 8x6) నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడడంతో ఆదివారం ఆ జట్టు 5 వికెట్ల తేడాతో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌ను మట్టికరిపించింది. జోస్ ఇంగ్లిష్ (85; 33 బంతుల్లో 10x4, 6x6) చెలరేగడంతో మొదట లఖ్‌నవూ 8 వికెట్ల నష్టానికి 203 పరుగులు చేసింది. షాబాజ్ అహ్మద్ (43 నాటౌట్; 25 బంతుల్లో 3x4, 3x6) కూడా రాణించాడు. చెన్నై బౌలర్లలో ఒవర్టన్ (3/36), నూర్ అహ్మద్ (1/24) ఆకట్టుకున్నారు. ఉర్విల్‌తో పాటు రుతురాజ్ (42; 28 బంతుల్లో 3x4, 2x6) సత్తా చాటడంతో లక్ష్యాన్ని సీఎస్కే 19.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 2019 తర్వాత ఐపీఎల్‌లో 180ం లక్ష్యాన్ని చెన్నై ఛేదించడం ఇదే తొలిసారి కావడం విశేషం. చెన్నై విజయాన్నందుకుందంటే ప్రధాన కారణం ఉర్విల్ పటేల్ విధ్వంసమే. గెలుపు ముంగిట తడబడ్డ సీఎస్కే.. ఆరంభంలో ఉర్విల్ ధనాధన్ ఇన్నింగ్స్ కారణంగా సాధించాల్సిన రన్‌రేట్ అందబాటులో ఉండడంతో గట్టెక్కింది. ఛేదనలో శాంసన్ (28; 14 బంతుల్లో 3x4, 2x6) చెలరేగడంతో 4వ ఓవర్లో 45/0తో బలంగా నిలిచింది చెన్నై. శాంసన్‌ను దిగ్వేశ్ ఔట్ చేసినా.. లఖ్‌నవూకు ఎలాంటి ఉపశమనం దక్కలేదు సరికదా.. ఆ జట్టు పరిస్థితి దయనీయంగా మారింది. శాంసన్ స్థానంలో వచ్చిన ఉర్విల్ భీకరంగా విరుచుకుపడ్డాడు. పిడుగుల్లాంటి షాట్లతో సిక్స్‌ల మోత మోగించిన అతడు.. స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోశాడు. అవేష్ ఓవర్లో వరుసగా మూడు సిక్స్‌లు దంచిన అతడు.. దిగ్వేశ్ ఓవర్లో మూడు సిక్స్‌లు, ఫోర్ బాదేశాడు. షమి బౌలింగ్‌లోనూ ఓ సిక్స్ కొట్టిన ఉర్విల్.. ఓ సింగిల్‌తో అర్ధశతకం పూర్తి చేశాడు. పదో ఓవర్లో ఉర్విల్ నిష్క్రమించేటప్పటికి స్కోరు 125. చెన్నై విజయం చాలా తేలికే అనుకున్నారంతా. కానీ ఆ జట్టు అనూహ్యంగా ఒత్తిడికి గురైంది. ఓపెనర్ రుతురాజ్ ధాటిగా ఆడలేకపోయాడు. కార్తీక్ శర్మ కూడా అంతే. పరుగులు చేయడానికి చెమటోడ్చాడు. హఠాత్తుగా బౌండరీల రాక ఆగిపోయింది. 15 ఓవర్లు ముగిసే సరికి రుతురాజ్ వికెట్‌ను కోల్పోయిన సీఎస్కే 165/3తో నిలిచింది. పరుగుల రాకపోవడంతో అసహనానికి గురైన బెవిస్.. తరాతి ఓవరో బౌలయాడు. కారీక్ శరు కూడా ఔట్ కావడంతో మ్యాచ్ ఆసక్తికరంగా మారింది. పరుగుల రాక కష్టమైన వేళ, చివరి మూడు ఓవర్లలో 30 పరుగులు చేయాల్సిన స్థితిలో సీఎస్కేపై ఒత్తిడి పెరిగింది. లఖ్‌నవూకు ఆశలు రేగాయి. అయితే ప్రశాంత్ వీర్.. 18, 19వ ఓవర్లలో ఒక్కో సిక్స్ కొట్టడంతో చెన్నై పని తేలికైంది. ఆఖరి ఓవర్లో ఆ జట్టు 10 పరుగులు చేయాల్సిన స్థితిలో స్పిన్నర్ మార్‌క్రమ్ రెండు వైడ్లతో మొదలు పెట్టాడు. ఆ తర్వాత దూబె వరుసగా రెండు సిక్స్‌లతో సీఎస్కేను గెలిపించాడు.

మెరిసిన ఇంగ్లిస్:

ఇంగ్లిస్ విధ్వంసంతో మొదట లఖ్‌నవూ మెరుగైన లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. అయితే ఘనంగా ఆరంభించిన ఆ జట్టు.. ఇంకా పెద్ద స్కోరే చేయాల్సింది. కానీ చెన్నై బంతితో పుంజుకుని లఖ్‌నవూను కట్టడి చేయగలిగింది. ముఖ్యంగా ఒవర్టన్, నూర్ అహ్మద్ సూపర్‌గా బౌలింగ్ చేశారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ.. ఇంగ్లిస్ విధ్వంసంతో 5 ఓవరలో 77/0తో తిరుగులేని సితిలో నిలిచింది. హెూసీన్ వేసిన ఇన్నింగ్స్ తొలి ఓవర్లో వరుసగా 6, 4, 6 బాదిన ఇంగ్లిస్... అదే జోరును కొనసాగించాడు. కాంబోజ్ ఓవర్లో రెండు సిక్స్‌లు, ముకేశ్ ఓవర్లో రెండు ఫోర్లు, రెండు సిక్స్‌లతో చెలరేగిపోయాడు. హోసీన్ బౌలింగ్‌లో వరుసగా 4, 4, 6, 4 దంచేశాడు. ఇంగ్లిస్ కేవలం 17 బంతుల్లోనే అర్ధశతకం సాధించాడు. ఆరో ఓవర్ నుంచి ఆట స్వరూపమే మారిపోయింది. మార్ష్‌ను ఔట్ చేయడం ద్వారా ఎల్ఎస్జీ పతనాన్ని ఆరంభించిన సీఎస్కే.. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో క్రమం తప్పకుండా వికెట్లు పడగొట్టి పరుగుల వేగానికి కళ్లెం వేసింది. పేలవ ఫామ్‌ను కొనసాగిస్తూ పూరన్ (1) ఇలా వచ్చి అలా వెళ్లగా.. పదో ఓవర్లో ఇంగ్లిస్, పంత్ (15)ను ఔట్ చేయడం ద్వారా లఖ్‌నవూను ఒవర్టన్ గట్టి దెబ్బతీశాడు. మార్‌క్రమ్ (6) రనౌటయ్యాడు. అక్షత్ రఘువంశీ (18) నిలబడ్డా.. వేగంగా పరుగులు చేయలేకపోయాడు. 7-16 మధ్య 10 ఓవర్లలో లఖ్‌నవూ.. 5 వికెట్లు కోల్పోయి 68 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయితే షాబాజ్ బ్యాట్ ఝుళిపించడంతో ఆఖరి నాలుగు ఓవరలో ఎల్ఎస్జీ 44 పరుగులు రాబటింది.

కొంచెం భయంగా ఉన్నా.. ఎగ్జైటింగ్‌గా ఉంది

బాలీవుడ్ గ్లామర్ బ్యూటీ దిశా పటానీ, ఇప్పుడు గ్లోబల్ స్టేజ్ మీద తన సత్తా చాటడానికి సిద్ధమైపోయింది. ఆమె నటిస్తున్న మొదటి హాలీవుడ్ చిత్రం 'ది పోర్టల్ ఆఫ్ ఫోర్స్' ట్రైలర్ తాజాగా విడుదలై సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ సినిమాలో దిశా తన మునుపెన్నడూ చూడని అత్యంత పవర్‌ఫుల్, యాక్షన్ అవతారంలో కనిపిస్తోంది. ఈ అంతర్జాతీయ ప్రాజెక్ట్‌లో దిశా పటానీ 'జెసికా' అనే కీలక పాత్రను పోషిస్తోందట. ఇందులో దిశా తన విశ్వరూపం చూపించబోతోంది. ఇక తన హాలీవుడ్ ఎంట్రీ గురించి దిశా మాట్లాడుతూ.. "ఈ అంతర్జాతీయ ప్రాజెక్ట్ కోసం నేను ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నాను. మొదటి హాలీవుడ్ సినిమా అంటే కొంచెం భయంగా ఉన్నా, ఎంతో ఎగ్జైటింగ్‌గా ఉంది. ఇంత పెద్ద నటీనటులతో కలిసి పని చేయడం నాకు ఒక గొప్ప పాఠంలా అనిపించింది. కథలు చెప్పడానికి భాష లేదా భౌగోళిక సరిహద్దులు అడ్డంకి కావని నేను అర్థం చేసుకున్నాను. మన దేశంలో నేర్చుకున్న యాక్షన్ విద్యను గ్లోబల్ ప్లాట్‌ఫామ్ మీద చూపించడం నాకు ఎంతో గర్వంగా ఉంది" అని సంతోషం వ్యక్తం చేశారు.

నా అవుట్‌ఫిట్ గురించి ఎగ్జైటెడ్‌గా ఉన్నా

యంగ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తన కెరీర్‌లో మరో అద్భుతమైన మైలురాయిని చేరుకోబోతున్నారు. మే 14న ప్రతిష్టాత్మకమైన కాన్స్ ఫిలిం ఫెస్టివల్ వేదికపై ఆమె మొదటిసారి సందడి చేయనున్నారు. ఇటీవల విడుదలైన ఆమె చిత్రం 'లోకా - చాప్టర్ 1 - చంద్ర' ఘన విజయం సాధించిన నేపథ్యంలో, ఈ అంతర్జాతీయ ఆహ్వానం అందడం పట్ల ఆమె ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "సినిమా ప్రపంచంలో కాన్స్ ఫెస్టివల్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాంటి వేదికపై అడుగుపెట్టడం నాకు చాలా గర్వంగా అనిపిస్తోంది. ముఖ్యంగా 'లోకా' సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ చూస్తుంటే, నా కాన్స్ అరంగేట్రం నాకు మరింత స్పెషల్‌గా అనిపిస్తోంది" అని కళ్యాణి తన ఎగ్జైట్‌మెంట్‌ను పంచుకున్నారు. ప్రస్తుత కాలంలో భారతీయ సినిమాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్న తీరుపై కళ్యాణి హర్షం వ్యక్తం చేశారు. "మన కథలు, మన గొంతుకలు ఇప్పుడు గ్లోబల్ స్థాయిలో వినిపిస్తున్నాయి. ఈ గొప్ప మార్పులో నేను కూడా ఒక భాగం కావడం, నా కెరీర్ ఈ దశలో ఉండగా కాన్స్ వంటి వేదికను అనుభవించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను" అని ఆమె పేర్కొన్నారు. ఈ వేడుకను ఎటువంటి ఒత్తిడి లేకుండా, ఎంతో హాయిగా ఆస్వాదించాలని తాను అనుకుంటున్నట్లు ఆమె తెలిపారు. రెడ్ కార్పెట్ మీద కళ్యాణి ఎలా కనిపిస్తారనే దానిపై ఇప్పటికే సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దీనిపై ఆమె స్పందిస్తూ.. "నా అవుట్‌ఫిట్ గురించి నేను కూడా చాలా ఎగ్జైటెడ్‌గా ఉన్నాను. కొన్ని విషయాలు ఇంకా ప్లాన్ చేస్తున్నాం, కానీ కచ్చితంగా అందరినీ ఆకట్టుకునేలా నా లుక్ ఉంటుంది. ఇది నా కెరీర్‌లోనే మరుపురాని క్షణం" అని చెప్పారు. 'లోకా -- చాప్టర్ 1 -- చంద్ర' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన కళ్యాణి, ఇప్పుడు కాన్స్ వేదికపై తన మెరుపులు మెరిపించడానికి సిద్ధమవుతున్నారు.

వైట్ శారీలో రాశి సింగ్

మోస్ట్ బ్యూటిఫుల్ నటి రాశి సింగ్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. ఈమె సినిమాల కంటే సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా పాపులారిటీ సంపాదించుకుంది. ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆమె పోస్ట్ చేసే ఫోటోలు అనేకసార్లు వైరల్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. తాజాగా మరోసారి రాశి సింగ్ తన స్టైలిష్ లుక్‌తో నెట్టింట హల్‌చల్ చేస్తోంది. తెలుపు రంగు పలుచటి శారీలో అందంగా మెరిసిపోయిన ఈ బ్యూటీ, దానికి తగిన బ్లౌజ్‌ను ధరించి ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. అలాగే తన కురులను ముందుకు వదిలేసి, ట్రెండీ ఇయర్ రింగ్స్ ధరించడం ద్వారా మరింత ఆకర్షణీయంగా కనిపించింది. మొత్తంగా వైట్ శారీలో రాశి సింగ్ ఫ్రంట్ అండ్ బ్యాక్ అందాలు ప్రత్యేకంగా హైలైట్ కావడంతో ప్రస్తుతం ఈ ఫోటోలు సోషల్ మీడియాలో సూపర్ వైరల్ అవుతున్నాయి.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.